

# ఎవరికెవరు?

కథానిక

“ఏమోయ్ రంగారావు మీ స్నేహితుడు హరిశ్చంద్రరాజు ఇప్పుడో పెద్ద ఫాక్టరీ కట్టించాడట. నీకూ, ఆయనకూ చాలా స్నేహం కదూ? ఇలా ఉద్యోగంలేక నానాతిప్పలూ పడటం దేనికి?...”

చక్కని సిమెంటురోడ్డుపక్కనే కాలిబాట ఉంది. కాలిబాటనానుకొని మురికికాలువ. కాలిబాటనే పోతూన్న రంగణ్ణి ఆపి ఎవరో స్నేహితుడు హెచ్చరించి పోయాడు.

అవును. తనకీ రాజుకీ చాలాదోస్తీ ఉంది. అంతేకాదు, తనెంత బీదవాడైనా, తనుచేసిన సహాయం, రాజు యీ జన్మలో మరచిపోవడం అసంభవం. అందులో రాజులాంటివాడు అసలు మరచిపోడు. తళుక్కున ఆలోచనతోచింది.

ఇంటివేపు మళ్ళేడు. సిమెంటురోడ్డు చాలా నున్నగా తీర్చిదిద్దినట్లుంది. ఎక్కడా ఇంత చెత్త అయినా కనబట్టంలేదు. తనుఉండే యింటిలో ఇంతపరిశుభ్రత ఎక్కడా కనుపించదు. నేలంతా మట్టి, గోడలన్నీ మట్టివే. పైన తాటాకులు. ఘట్టిగా వానకురిస్తే యింట్లోనే ఉంటాయి నీళ్ళన్నీ. ఆ గుడిసెముందు బ్రహ్మాండమైన మురికికాలువ. ఊరి మురికినీరంతా ఆ కాలువగుండానే పోతుంది. అసహ్యం...

నడుస్తూ ఉంటే తనూ-రాజూ కలిసి చదువుకున్నరోజులు గుర్తుకు వచ్చాయి. అప్పుడు తన సంసారంయింత చితికిపోలేదు. తండ్రి ఉద్యోగం చేస్తున్నాడు. వచ్చే రెండెకరాలమీది కౌలూ తింటానికి సరిపోయేది. తనలాంటి వాళ్లకు ఉద్యోగమే జీవనాధారం. అందుకని తండ్రి చదివించేవాడు. తనూ అదేఉద్దేశ్యంతో చదివాడు.

బి. ఏ. రెండోసంవత్సరపు చివరిరోజులు. ఎల్లాగో యూనివర్సిటీ ఫీజుకట్టాడు. రాత్రింబవళ్లు కష్టపడి చదువుతున్నాడు. కాని, బీదల జీవితాలేవేరు. డబ్బున్నవాడికి చదువురాదు. చదువుకొనేవాడికి డబ్బులేదు.

అప్పులు యెక్కువయ్యాయి. హోటలుకు కట్టాలి. నాలుగు సంవత్సరాలు ఆ హోటలులోనే తినడంవల్ల, ఆ నమ్మకంతో అతను అప్పుపెట్టాడు. అప్పు బాగా పెరుగుతోంది. హోటలు యజమాని తొందర పెడుతున్నాడు. చాకలికి బట్టలు ఉతికినందుకు నెలనుంచి యివ్వాలి. ఇంటి అద్దె బాకీ. ఇంటివద్దనుంచి డబ్బు యింకా రాలేదు. ఇవన్నీ మనస్సులో పీకుతున్నా, భవిష్యత్తు భయపెట్టి చదివిస్తోంది.

ఆవాళ యింటి దగ్గరినుంచి ఉత్తరం వచ్చింది. ధాన్యం రాలేదు. తన చదువుకోసం, తండ్రి రూపాయికి అణాచొప్పున వడ్డీకితెచ్చి పంపాడట. అప్పులవాళ్లు భూమి కాజేశారు. గత్యంతరంలేదు. తిరిగి రమ్మని వ్రాశాడు-తండ్రి.

ఇంక తనకు గత్యంతరంలేకపోయింది. అప్పు ఎలా తీర్చటం? తీర్చకుండా పోతే ఎలా? తన కింకేమైనా పరువుంటుందా? గబగబ బెడ్డింగు

యామిజాల శంకరం

చుట్టేవాడు. మళ్ళీ విప్పేశేవాడు. విప్పటం... చుట్టటం... ఇలా చాలాసేపు అవస్థపడ్డాడు. ఇంకా ఇక్కడవుంటే ఇంకా పెరుగుతాయి. డబ్బు రచ్చేమార్గం. ఇంటికి వెళ్ళిమాత్రం యెలా పంపించగలడు. ఉద్రేకం వచ్చింది. బెడ్డింగు చెల్లాచెదరుగా విప్పిపడేసి గబగబా బయట పడబోయాడు.

గుమ్మంలో ఎవరినో గుద్దుకున్నాడు. తలెత్తి చూస్తే రాజు. లాగూ చొక్కా మడతలు సర్దుకుంటూ, తాకిడివల్ల అంటిన దుమ్ము దులుపుకుంటున్నారు. ధనవంతులబిడ్డ. బట్టలుమాత్రం ఎందుకు నలగాలి?

"సారీ! క్షమించండి." అస్పష్టంగా అన్నాడు రంగా.

"ఫరవాలేదు. అయినా ఏమిటంత ఖంగారు. ఏంజరిగింది?" ప్రశ్నించాడు. చెప్పలేదు రంగా. రాజు రంగణ్ణివెంటపెట్టుకొని కాలువకేసి షికారు నడిచాడు. దార్లో విషయమంతా కొద్దికొద్దిగా మెల్లిమెల్లిగా లాగాడు. తను ఊహించింది. తనకి తెలిసింది అంతా నిజమైనందుకు ఎగిరి గంతేసినంత పని అయింది.

హరిశ్చంద్రుడు ప్లేటుమార్చాడు. అన్నాడు గదా "రంగా! ఎల్లానూ నువ్వు పరీక్షకు వెళ్ళటం కష్టం. పోతేపోయింది యింటికైనా వెళ్ళటానికి వీలులేదు. ఈ అప్పులన్నీ వదలి వెళతావా?... కష్టం."

"అదే నేనూ ఆలోచిస్తున్నాను రాజూ! నాకూ ఏమీ పాలుపోవడంలేదు."

"పరీక్షకు వెళితే ప్యాసయినట్టే కదూ?"

"క్లాసు రావాలి. తప్పకుండా వస్తుంది."

"అయితే ఒక పనిచేయి. ఇప్పుడే అప్పుల బారినుండి తప్పించుకోవడం కష్టం. అందుకని, ఆ అప్పులన్నీ నే తీర్చేస్తాను."

"నిజంగానా?" రంగాకు భూమి ఆకాశం తల్లక్రిందులైనట్లనిపించింది. నిజంగా, రాజుకలుచుకుంటే అప్పులెంత?

"అయితే, నువ్వూ నాకో ఉపకారం చేసి పెట్టాలి."

"ఎలాంటిదైనా చేస్తాను. తప్పకుండా చేస్తాను. నువ్వు నా పరువు నిలబెడుతున్నావు."

"కాబట్టి నువ్వూ నా పరువు నిలబెట్టాలి."

"అంటే నేనేం చేయాలి?"

"అయితే విను. నిన్ను పరీక్షలదాకా ఇక్కడే ఉంచుకొని ఖర్చులని నేనే భరిస్తాను. వింటున్నావా రంగా! నువ్వుమాత్రం నా నెంబరువేసి పేపరు వ్రాయాలి."

"అంటే నీ బదులు నేను రాసిపెట్టాలా?"

"నీ పేపరు నేను వ్రాస్తా. ఆలోచించుకో. యీ పరీక్షకు వెళ్ళకటూ ఉంటుంది భవిష్యత్తులో ఎప్పుడో కూర్చొని నీవు పరీక్ష యిచ్చి ప్యాసవగలవు. అందుకని నాకీ ఉపకారం చేసి పెట్టు. మళ్ళీ నావల్ల, ఎప్పుడు, ఏ ఉపకారం కావలసివచ్చినా చేసిపెడతాను."

రంగారావు కేమీ పాలుపోలేదు. అంతకన్నా గత్యంతరం లేదు. ఒప్పుకో తప్పడంలేదు. అతని కన్నా గత్యంతరం లేదు. ఒప్పుకోక తప్పదం లేదు. అతని పేపరు తను రాయాలి. అతని నెంబరు తను వెయ్యాలి. అతను ప్యాసవుతాడు. తను. ఏమైనాకానీ. ఒప్పుకున్నాడు.

"ఇదిగో రంగా. నెంబరు వేయడంలో పొరపాటు జరిగిందా ఇద్దరం ఎందుకూ పనికిరాకుండా పోతాం. నీ నెంబరు నువ్వు వేసి, అదే నెంబరు నేనూ వేస్తే, పేపర్లు దిద్దరు."

"అగురాజూ అంత ద్రోహంచేయడీ రంగా."

అంతే. ఆనాటినుంచి తనకేదికావాలన్నా రాజు తెచ్చియిచ్చేవాడు. రాత్రిపూట తను చదువుతూ ఉంటే అతను హాయిగా పడుకునేవాడు. అతను చదవకపోయినా ఫరవాలేదు. తను చదవకపోతే ఎలా కుదురుతుంది. రాత్రి టీ బోయ్ తెచ్చియిచ్చేవాడు. అది త్రాగి, మరొకడికోసం చదివేవాడు.

తనకు తలనొప్పివస్తే హామంది డాక్టర్లదగ్గర మందు యిప్పించేవాడు. కాస్త విశ్రాంతితీసుకుంటూంటే, ఇహచాలు చదవవోయ్! అంటూ హెచ్చరించేవాడు కొన్నికొన్ని సమయాల్లో ఒక మనిషిని, మరోమనిషి యిట్టే బానిసగా చేసుకోగలడు. ఏమైనాచేయగలడు. అంతా డబ్బుతో ఉంది. అంతే అనాడు తనకు తట్టిన ఊహ.

తనిప్పుడు ఉద్యోగంకోసం అనేకబాధలు

పడుతున్నాడు. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో మూడుసార్లు రిన్యూచేయించాడు. సోమరిపోతుల్ని లెక్కపెట్టే ఆఫీసది. అందులో తనొకడు. తనకన్నా ఎంతో వెనుక రిజిష్టరుచేయించుకున్న వాళ్ళు ఎంతోమంది తనకన్నా ముందు ఉద్యోగం సంపాదించుకున్నారు. కాని, తనకుమాత్రం మోక్షంలేదు. సర్వీసుకమిషన్ పరీక్షకు కూర్చుందామా అనుకున్నాడు. దాని ఫీజు, ఆ సెంటరు వెళ్ళేందుకు చార్జీలు—అవేవుంటే బి.ఏ. ఏనాడో ప్యాసయ్యేవాడు.

ఒకనాడు పొరుగూళ్లో ఎవరో ఆసామి ఉద్యోగమిప్పిస్తానని తీసుకొని వెళ్ళాడు. నష్టజాతకుడికి ఎప్పుడైనా అంతే. తిరిగిరావటానికి చేతిలో కానీలేకపోయింది. స్టేషనునుంచి కూలీగా పెట్టెలు మోసి ఆ డబ్బుతో యింటికిచేరుకున్నాడు. తలచుకుంటే దుగ్ధ, కంఠ శోషమాత్రమే.

ఒక విషయం అర్థం చేసుకోవాలంటే, ఆ విషయంలో కొంత అనుభవముండాలి. ఒక నిరుద్యోగి పడేపాట్లు, ఒకనాడు ఉద్యోగంకోసం గాలించినవాడికి బాగా అర్థం అవుతుంది.

అయితే ఉద్యోగంచేసే ప్రతివాడికీ జీవనాధారం అదికాదు. ఒక ఆసామీ ఉండేవాడు బాగా భూమి ఉంది; ఇల్లు ఉంది; బ్యాంకిలో కొంతడబ్బూ ఉంది. ఇంకా చెప్పాలంటే వీటన్నింటిని చూట్టానికి తండ్రివద్ద ఎప్పుడూ యిద్దరు, ముగ్గురు గుమాస్తాలుండాలి. అతనుద్యోగంచేస్తున్నారు. రాబడి 70-0-0 మాత్రమే. సరిపోక యింటివద్దనుంచి నెలకు వంద తెప్పించుకునేవాడు. ఉద్యోగం పురుషలక్షణమంటే ఇదేనేమో అనుపించింది. ఎందుకంటే ఇతనికి వచ్చే జీతం, ఇతని తండ్రి గుమాస్తాల కిస్తున్నాడు. ఈ విషయం చాలామంది నమ్మరు.

ఇంకా చాలామంది ఉన్నారు. ఇలాంటి వాళ్ళను పసికట్టాలంటే, మీరు స్వయంగా చూడాలని ఉంటే, ఉద్యోగస్థుల్ని పరిశీలించండి. కేవలం దానిమీద బ్రతికేవాడు, అణిగిమణిగీ ఉంటాడు. ఖులాసాగా చేసేవాడెప్పుడూ చిర్రుబుర్రుమంటూ ఉంటాడు. ఎందుకంటే అతనికీ ఉద్యోగంపోయినా లెక్కలేదు. కాని వాళ్ళకు ఉద్యోగాలు తొందరగానూ వస్తాయి. ఎలాంటి సందర్భంలోకూడా తీసివేయటం జరగదు. దీని భావమేమి తిరుమలేశ అనిపిస్తుంది. అలాంటి వాళ్ళకు ఏమీ తెలియదు. కాని వాళ్లు రావటం రావటం ఉన్నతపదవుల్లో వస్తారు! ఒక గుమాస్తా చదివినంతే చదివి ఉంటాడు. అతనుచేసేది ఏమీ లేదు. సంతక మెక్కడపెయ్యాలో గుమాస్తా నడగాలి. మెట్లెక్కటంలోకూడా వాళ్ళే ముందు.

ఇలాంటివి చర్చించుకుంటే చాలాఉన్నాయి. ఇప్పుడ ప్రస్తుతం. రంగారావు ఇలా ఊహించుకుంటూ గుడిసె చేరాడు. ఇప్పటిదాకా ఆ గుడిసెకి వెళ్ళాలంటే అతనికి అసహ్యం. ఒళ్ళంతా చీమలు, గొంగడిపురుగులు పాకినట్టుంటుంది. ఇంట్లో పరిస్థితులు చూస్తే ఒళ్లు గగుర్పొడుస్తుంది. అందుకే ఎంతసేపైనా బజార్లలోనే తిరగాలనిపించేది. అట్లా ఉపశాంతి పొందేది మనస్సు.

తండ్రి తల్లికూడా పొమ్మని ప్రోత్సహించారు. "ఏమో! ఏ పుట్టలో ఏపాముందో ఎవరు చెప్పగలరు? వెళ్ళిరా నాయనా! మన అదృష్టం బాగుంటే మంచిదే దొరకవచ్చు"అన్నారు.

ఛార్జీలకోసం ఎంతో కష్టపడగా రానూ, పోనూ టిక్కెట్టుపోను పైన బేడమాత్రమేఉంది.

చేరాడు స్నేహితునింటికి.

రాజిప్పుడు జల్సా పురుషుడు. అతనిదర్శనం కష్టమైంది. అయితేం కాసేపుకూర్చుంటే అతనే కలుస్తాడు. కలువటమేమిటి, తన కలలన్నీ ఫలిస్తాయి. ఇంటివద్ద పడిగాపులు పడుతున్నాడు. మిగిలిన బేడా పెట్టి కాఫీత్రాగుదామా అనుకున్నాడు. వళ్ళంతా కుదిరించినట్లుంది. ఏమో ఇంకెంతసేపుండాలో ఎవరికి తెలుసు? అప్పుడాకలైతే. పోయేటప్పుడు త్రాగి బండిఎక్కవచ్చును అనుకున్నాడు. ఎదురుగుండా పంపు కనిపించింది. ముఖం, కాళ్ళు చేతులు కడుక్కున్నాడు. కాసిని నీళ్లత్రాగుతున్నాడు.

అంతే ఎవరో వస్తున్నట్లనుపించింది. చూస్తే రాజు. బ్రతికానురా దేవుడా అనుకున్నాడు. అక్కడున్న నౌకర్లద్వారా కబురుపంపాడు. వాళ్ళు తిరిగివచ్చి చాలా వింతగా మాట్లాడారు. ఆఖరుకెలాగో దర్శనం సంపాదించుకున్నాడు.

కుచేలుడు కృష్ణునిదగ్గరకు పోయినంత సంతోష పడ్డాడు. కాని అంతా కృష్ణులా?

"ఎందుకొచ్చావ్?"... అధికార స్వరంతో అడిగాడు రాజు.

"నేను రంగారావుని, నీ బాల్యస్నేహితుణ్ణి" అని చెబుదామనుకున్నాడు. కాని చెప్పలేకపోయాడు. ఇదివరకే ఆ విషయం నౌకర్లద్వారా తెలియపరచాడు. స్వయంగా తనిప్పుడు కనిపిస్తున్నాడు. రాజు చుట్టూ చాలామంది మిత్రులు చేరారు. వాళ్ళను చూస్తూంటే తనొక మనిషిగా కనపడలేదేమో.

"చెప్పవేం?"అన్నాడు రాజు. అయితే రాజు ఎగాదిగా పరీక్షగా ఏమీ చూడలేదు. మామూలుగా ఒకటిరెండుసార్లు చూచి ఉంటాడు. ఉద్యోగంకోసం వచ్చిన అందరిమల్లేనే తనతో మాట్లాడుతున్నాడు. అక్కడ తనకేం ప్రాముఖ్యం కనబళ్ళా.

"చెప్పవేం?" అన్న గదమాయింపుతో కోలుకొన్నాడు మాటలురాలేదు. తడుముకుంటూ "ఉద్యోగం...ఏదైనా..."

"అబ్బే యిక్కడేం ఖాళీలులేవు. వెళ్ళు. ఇంకానిలుచున్నా వెందుకు. వెళ్ళమని చెప్పటం నీకుకాదూ? వెళ్లు.."

గిర్రున వెనక్కితిరిగాడు రంగా. బయటకొచ్చేశాడు. గోడకుముఖాన్ని చేర్చి భోరున ఏడ్చాడు రంగారావు.

---

స్కెచ్

# మారాజులు

"పతి"

చిన్నతనంలో మొదటిసారి విన్నా నా మాట, ఆయనకేమమ్మా మహారాజు అని. అప్పుడైదారేండ్లకంటే ఎక్కువుండవు. ఒకరోజు ప్రొద్దుటపూట చద్దెన్నం తింటున్నాం, మేం పిల్లలందరం. అమమ్మతోటి జీతగాడు చెప్పాడు పాపిరెడ్డి వస్తున్నాడనిగాదు, పాపిరెడ్డిని తెస్తున్నారని.

పాపిరెడ్డంటే హడలు నాకు. మామయ్యయింటికొచ్చిన మనుష్యులతోటి పాపిరెడ్డిసంగతే మాట్లాడుతుండేవాడు. ఊళ్ళో ఏ పోట్లాటలొచ్చినా, ఎవరితలకాయలు పగిలినా, ఎవరి గడ్డివాములు తగలబడ్డా జాడతెలీకుండా ఏమనషైనా మాయమైనా, ఎప్పుడైనా ఎర్రటోపీల మనుష్యులొచ్చినా పాపిరెడ్డిలేంది పనిసాగేదిగాదు. పాపిరెడ్డి మాటంటే పల్లెమొత్తానికి హడలు. ఒకటిరెండుసార్లు పాపిరెడ్డి మాయింటికి రావటంకూడా జరిగింది. ఒరేయ్ పాపిరెడ్డొచ్చాడు రోయ్ అంటే తలుపుసందుల్లోంచి తదేకంగా చూసేవాళ్ళము. కోరమీసాలు, ఎఱ్ఱటి చింతనిప్పుల్లాంటి కళ్లు నోటిలో యింతపొడుగుచుట్ట, మొదటిసారి చూడంగనే నాగుండెలు మన్నయి.

అప్పుడప్పుడు అమ్మమ్మ రాక్షసుల కథలు చెబుతుండేది. ఆ రాక్షసుల కథలు వినంగానే పాపిరెడ్డి గుర్తొచ్చేవాడునాకు. ఒకరోజు ఓ రాక్షసుడికథ చెబుతుంటే మా భద్రంగాడడిగాడు రాక్షసులంటే ఎట్లావుంటారని. ఒరే అచ్చం పాపిరెడ్డిలాగా వుంటారు. కాని కాళ్ళూ చేతులూ మాత్రం వెనక్కు తిరిగి వుంటయ్. దున్నపోతులను తింటారు. ఆకాశంలో నడుస్తారుకదా అమ్మమ్మా అన్నాను నేను. పెద్దగా అరవ్వాకు వెధవా, ఎవరైనా వినేరు అన్నది అమ్మమ్మ. అమ్మమ్మలాంటి పెద్దవాళ్ళే జడుసుకుంటుంటే అమ్మో అనుకునేవాణ్ణినేను. సన్నాయి మేళం వినపడుతున్నది. పాపిరెడ్డిని వూరేగిస్తున్నారు కాబోలు. అమ్మమ్మా, యింకా పెద్దవాళ్ళూ అంతా దొడ్డివాకిట్లోకిపోయి చూస్తున్నారు. అమ్మకూడా గబగబా వజ్జిగపోసి పోయింది. నేనూ మా భద్రంగాడు మిద్దెక్కి చూశాం. పాపిరెడ్డిని పండుకోబెట్టి నలుగురు మోసుకుంటూ, తమలపాకులు ఏసుకుంటూ పోతున్నారు. అతడికేం "మారాజులాగా పోయినాడు" అంటున్నది అమ్మ యెవరితోనో. అబ్బో పాపిరెడ్డి రాజై